# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్





మంగళవారం 15
అక్టోబర్ 2024 , పేజీలు 06


# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,14అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు



సి.వి.బాలమురళి, కె. హెచ్. సునీల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, వయోజన విద్య, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పంచాయతీ శాఖ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టి కొనసాగుతున్న అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని, 250 మంది జనాభా కన్నా అధికంగా గల వివిధ గ్రామాలనుండిమండలకేంద్రానికి అనుసంధానమయ్యే బి.టి.రోడ్లు, మరమ్మత్తు వివరాలతో నిబంధనలకు లోబడి నివేదిక అందించాలని తెలిపారు.


మిగితా 5 లో


### ప్రజావాణి దరఖాస్తుల

# పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




5 లో


## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణిలో ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





### ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 14 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

సిర్పూర్- టి మండలం పారిగాం గ్రామానికి చెందిన ఆనందరావు తాను రోడ్డు గ్రావెలింగ్, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేశానని, సంబంధిత బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన రాహుల్ కుమార్ తాను టి-హబ్ లో ఫార్మసిస్టు పని చేసిన కాలానికి వేతనం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన బోర్లకుంట రాయమల్లు తాను డి. ఎస్. సి. లో ర్యాంకు వచ్చి ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన ఉద్యోగం రాలేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన కృష్ణచంద్ అగర్వాల్ తనకు గంగాపూర్ గ్రామ శివారులో పట్టాభూమి విక్రయించగా మిగిలిన భూమికి హద్దులు నిర్ధారించి ఇవ్వాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన జాడి కార్తి కిరణ్ తనకు డి. ఎస్. సి.-2024 లో ర్యాంకు వచ్చినా ఉద్యోగం రాకపోవడానికి గల కారణాలు తెలియజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ జిల్లాలో ఐ.టి.ఐ. మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణం పోచమ్మ బస్తీకి చెందిన సమ్ము పారిజాతం తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత ప్రజావాణి కార్యక్రమం పెండింగ్ దరఖాస్తుల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించారు.

## రైతుల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
### - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి,14అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

రైతుల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్ని, కొనుగోలు



కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలంలోని మార్కెట్ యార్డులో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతుల గురించి ఆలోచించి ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. సోయాబీన్ కనీసం మద్దతు ధర 4892 రూపాయలు ఉందని,రైతుల తమ పంటలను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు.మధ్యవర్తులను దళారులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్,డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

### షెడ్యూల్ ప్రాంతంలో
## ఇందిరమ్మ కమిటీలు చట్టవిరుద్ధం
### - ఆదివాసి సేన ఇంద్రవెల్లి మండల కన్వీనర్ మేస్రం సుదర్శన్

**ఇంద్రవెల్లి,14అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ కమిటీ ఎంపిక ప్రక్రియ సరైన పద్ధతి కాదని, ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు పిసా, గ్రామ సభలకే ఉంటుందని ఆదివాసి సేన మండల కన్వీనర్ మెస్రం సుదర్శన్ అన్నారు. సోమవారం మండలంలోని ఆదివాసి సేన ఇంద్రవెల్లి మండల కన్వీనర్ మేస్రం సుదర్శన్ ఆధ్వర్యంలో




మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనూ, కాంగ్రెస్ ప్రభుత్వం కుడా యాదావీధిగా పాటిస్తూ, ఏ మాత్రం ఏజెన్సీ ప్రాంత చట్టాలు పట్టించుకోకుండా... ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పని చేయడం సరైన పద్ధతి కాదని ఆయన మండిపడుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి, ఏజెన్సీ ప్రాంతంలో జీవో లో తగిన మార్పులు పెసా చట్టానికి అనుగుణంగా మార్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని ఆదివాసి సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన ఇంద్రవెల్లి మండల కో- కన్వీనర్ సేడ్మకి కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ను సన్మానిచిన రేషన్ డీలర్లు

**సిరికొండ అక్టోబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ రవీందర్ ను సన్మానం చేసిన రేషన్ డీలర్లు ఈ కార్యక్రమంలో ఈ కా ర్య క్ర వ ం ల లో డిప్యూటీ తహశీల్దార్ ఉపేంద్ర రేషన్ డీలర్లు ఆనంద్ రావ్, జైపాల్, గులాబ్ సింగ్, వివిధ డీలర్లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి
### - మాదిగ సామాజిక వర్గ నాయకులు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఎస్సీ వర్గీకరణ విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారని మాదిగ కులానికి చెందిన నాయకులు అన్నారు. కడెంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యే వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని కోర్టు ఆదేశించడం జరిగిందని అన్నారు . అందుకోసం రెండు నెలల్లోగా నివేదిక ఇవ్వాలని, గైడ్లైన్స్ ను జారీ చేస్తూ ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక వెంకటస్వామి ధిక్కరించి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి శ్రీకారం చుడుతూ మాలల మధ్య, మాదిగల మధ్య చిచ్చు పెట్టడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసుకుంటూ, ఉమ్మడి జిల్లాలలో సమావేశాలు ఏర్పాటు చేస్తూ, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని గౌరవించని ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరగడం



వలన ఎస్సీలలో ఉన్న 59 కులాలు వారు సమానంగా బతుకుతారని, విద్యా, ఉద్యోగ రంగాల్లో వాటా కింది స్థాయి కులాలకు అందుతాయని వారు తెలిపారు. ఇకనైనా వివేక్ వెంకటస్వామి సామాజిక న్యాయ సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. మూర?త్వపు ఆలోచనలు మానుకొని దళితుల సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో అభివృద్ధి సాధించేలా సహకరించాలని తెలిపారు. ఇందులో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తరి శంకర్, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శనిగారపు కమలాకర్, కడం పెద్దూర్ మాజీ సర్పంచ్ చిట్యాల చిన్నయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పడిగల భూషణ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడిగల రాజనర్సయ్య , మసీదు భూమన్న మరియు తదితరులు ఉన్నారు.

## కమనీయం
## లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలోని సుర్జాపూర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రోజున శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిపారు. ముందుగా స్వామి వారికి అభిషేకం , మంగళ హారతి మంత్ర పుష్పం, అగ్ని ప్రతిష్టాపనం, విశ్నియాగం తదితర కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కోటపల్లి అనీష్ చే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గ్రామ విధుల గుండ ఆలయానికి పచ్చని పొర్క ఎదుర్కొని వచ్చి ఆలయ ప్రాంగణం పై వేశారు. అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం స్వామివారిని ఉరేగింపుగా ఎదుర్కొని ఆలయనికి తీసుకువచ్చి స్వామి వారి కళ్యాణన్ని కన్నుల పండుగగా నిర్వచించారు. ఆలయం వద్ద గురువారం రోజున స్వామి వారి రథోత్సవం మరియు జాతర కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి, రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన కమిటీ, సుర్జాపూర్ గ్రామభివృద్ధి కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమలలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారి నృత్య కళాకారిణి అన్వికను శాలువాతో సన్మానించిన....సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్

**ఇచ్చోడ అక్టోబర్14 సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని పట్వారీ గూడ గ్రామానికి చెందిన ప్రముఖ చిన్నారి నృత్య కళాకారిణి కిన్నెర్ల అన్విక ను ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లె శ్రీధర్, సంఘ ప్రధాన కార్యదర్శి ఆనంద్ లు శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది.. అలాగే చిన్నారి తల్లిదండ్రులు కిన్నేర్ల అవినాష్ రెడ్డి మౌనిక దంపతులను కూడా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ నాట్యంలో చక్కటి శిక్షణ పొంది ఏడేళ్ల ప్రాయంలోనే సప్తపదులను కళ్లకు కట్టినట్లు తన నాట్యంతో మంత్రముగ్ధులను చేస్తున్న చిన్నారిని అభినందించడం జరిగిందని పిల్లల ప్రతిభను గుర్తించి వారిలో దాగి ఉన్న కళలు ఉన్నత శిఖరాలకు వెళ్లేందుకు



కృషి చేస్తున్న చిన్నారి తల్లిదండ్రులను కూడా సన్మానించడం జరిగిందని... మా సకల కళా సంక్షేమ సంఘం చిన్నారి కళా ప్రదర్శనను రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించేందుకు మా సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సకల కళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆనంద్, చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాగ్దారిలో వైద్య శిబిరం

**నేరడిగొండ, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని వాగ్దారి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు సూపర్వైజర్ సంతోష్ తెలిపారు గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఇచ్చినట్టు తెలిపారు ప్రజలు అనారోగ్యంగా ఉన్నచో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని వారు తెలిపారు మురికి కాల్వలలో నీరు నిల్వ లేకుండా చూడాలని, గ్రామంలో పరిశుభ్రత పాటించాలని రోగాల బారిన ప డ క ు ం డ కాపాడుకోవచ్చని వైద్య సిబ్బంది తెలిపారు ఈ శిబిరంలో నరేందర్ రెడ్డి,గంగామణి,శ్యామల, ఆశ. వనిత ఉన్నారు.



## హత్యయత్నంకు ప్రయత్నం చేసిన వ్యక్తి అరెస్ట్

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 14,సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గర్మిల్లా శివారులోని భూమిని కబ్జా కు యత్నించి, భూమి యజమాని పై హత్య యత్నం చేసిన కుంట శ్రీనివాస్ అలియాస్ శ్రీను అనే వ్యక్తి ని అరెస్ట్ చేసినట్లు సోమవారం పత్రిక సమావేశం లో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ వెల్లడించారు.ఈ



సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ కుంట శ్రీనివాస్ 2013 ఒక ఎకరం భూమిని గర్మిళ్ల శివారులో కొనుగులు చేసి,ఇప్పుడు భూమి విలువ పెరగడంతో తన భూమి పక్కన వున్న స్థలాన్ని తన స్థలం అని చెప్పి ఆక్రమించుకుని దానిని అమ్మితే ఎక్కువ లాభాలు గడించవచ్చు అని అనుకోని ఈ భూమి ని కబ్జా చేయాలన్న ఉదేశం తో ఈ నెల 10 వ పక్క భూమి యజమాని పై తల్వారు తో పై దాడి చేయగా తప్పించుకున్నాడు.కుంట శ్రీనివాస్ అను అతను గట్టు వామనరావు దంపతులను హత్య చేసిన ఘటనలో ఏ1 నిందితుడు.ఇతని పై ఇప్పటి 5 కేసులు నమోదు అయి వున్నాయి.మంథని పోలీస్ లు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి ఒక పెద్ద తల్వార్ ను రికవరీ చేశామని అన్నారు.ఈ సమావేశంలో పట్టణ సీఐ బన్సీలాల్,ఎస్ ఐ సరెష్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్ర జెండాలన్నీ ఏకం కావాలి, దోపిడి లేని రాపిడి లేని రాజ్యాన్ని స్థాపించాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కమిటీ ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి లోని కొత్త బస్టాండ్ ఎం సి పి ఐ పార్టీ ఆఫీసులో పసులేటి వెంకటేష్ జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షతన ఎం సి పి ఐ యు పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి మాట్లాడుతూ ఎం సిపిఐ యు వ్యవస్థాపక నేత, అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఎక్స్ ఎమ్మెల్యే 16వ వర్ధంతి సందర్భంగా 17 అక్టోబర్ న కామ్రేడ్ ఓంకార్ 125 అడుగుల స్థూపం వద్ద మచ్చాపురం వరంగల్ జిల్లాలో జరుగు సదస్సులను జయప్రదం చేయాలని అన్నారు. కామ్రేడ్ ఓంకార్ నాటి ఉమ్మడి నల్గొండ నేటి సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ మండలం ఏపూరు గ్రామంలో జన్మించారు. తన 14వ ఏటనే గ్రామంలో భూస్వాములు నాటి నైజం పరిపాలనలో కాసిం రాజ్వీ సేనలు కొనసాగిస్తున్న దోపిడీ, పెట్టి చాకిరీ బానిసత్వానికి మహిళలపై సాగిస్తున్న దారుణ ఆకృత్యాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభలో చేరి గొరిల్లా శిక్షణ పొందిన సభ్యుడిగా, దళ నాయకుడిగా, ఏరియా దళ కమాండర్ గా నైజాం రజాకారు, భూసాబ్ మీ శక్తుల ఆగడాలపై మడమతిప్పని పోరాటం కొనసాగించారు. ఆ పోరాటంలో భూస్వాముల భూములను పేద ప్రజలకు పెంచడంలో ప్రముఖ పాత్ర పోషించారు. కామ్రేడ్ ఓంకార్ ఉద్యమ పోరాట కాలంలో నల్లగొండ,ఖమ్మం, కరీంనగర్,వరంగల్ జిల్లాల్లో ముఖ్యంగా గోదావరి ప్రాంత పోరాటాలలో ఆదివాసులతో మమేకమై నిర్వహించిన పోరాటపాత్ర గణనీయమైనది. పోరాట విరిన తర్వాత పార్టీ నిర్ణయం మేరకు వరంగల్ జిల్లాలో నాటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ, 1964లో మారుతిష్టు పార్టీ నిర్మాణంలో, 1984 నుండి పార్టీ వ్యవస్థాపక నేతగా అమృతం పొంది వరకు ఎంసీపీఐ పార్టీ నిర్మాణంలో ప్రధాన భూమిక ఓంకార్ పోషించారు. ఈ వక్షోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, ఎం సి పి ఐ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, కొండా శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు, ఆరెపల్లి సతీష్, ఆకాష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## సదర్మట్ సాగునీటిని చివరి ఆయకట్టు వరకు విడుదల చేయాలి

**కడెం,అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

సదర్మాట్ ఆనకట్ట ద్వార ఆయకట్టు చివరి వరకు సాగునీటిని విడుదల చేయాలని సదర్మాట్ కాల్వ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజేందర్ నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ఆదివారం కడెం మండల సమావేశంలో వారు మాట్లాడారు సదర్మాట్ ఆయకట్టు పంటలకు పూర్తిస్థాయిలో నీటిని అందించకపోవడంతో చిట్యాల,పెద్దూర్ తండ తదితర గ్రామాల వరకు సాగునీరు అందక ఖరీఫ్ సీజన్లోని పంటలు ఎండే పరిస్థితులు వస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులతో పర్యవేక్షించి ఆయకట్టు చివరి వరకు సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయకట్టు కాలువ కోతల గురైన ప్రాంతాన్ని పూర్తిస్థాయిల మరమ్మత్తులు చేసి సాగునీరు అందించాలని కోరారు.

## డిఎస్సి లో జిల్లాలో తృతీయ స్థానం సాధించిన మౌనిక

**బెల్లంపల్లి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**



టీచర్ పోస్ట్ సాధించాలనే పట్టుదలతో చదివి డి.ఎస్.సి పరీక్షల్లో జిల్లాలో తృతీయ స్థానం సాధించిన ఆలేటి మౌనిక. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లో ఈ ఘనత సాధించింది. సింగరేణి ఉద్యోగియైన తండ్రి ఆలేటి లక్ష్మణ్, తల్లి సుజాత ప్రోత్సాహం తో కరీంనగర్ శ్రీనుస్ ఇంగ్లీష్ చాంప్స్ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకున్నారు. మొదటి నుండి చదువులో ప్రధమంగా నిలిచిన మౌనిక కొద్ది రోజులు ప్రైవేట్ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఈసారి ఎలాగైనా టీచర్ పోస్ట్ సాధించాలనే దృఢసంకల్పంతో మొదటి ప్రయత్నంలోనే టీచర్ గా ఎంపికైనారు. టీచర్ పోస్ట్ సాధించిన మౌనికను కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

### ఆదివాసి సంక్షేమ పరిషత్

## నూతన మండల కమిటీ ఎన్నిక

**ఇంద్రవెల్లి,అక్టోబర్ 14,సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి సంక్షేమ పరిషత్ ఇంద్రవెల్లి నూతన మండల కమిటీని ఏన్నుకున్నట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నైతం బాలు ప్రకటించారు. సోమవారం మండలంలోని కంగనే ఫంక్షన్ హాల్ లో ఆదివాసి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకోగా అధ్యక్షులుగా , మర్సు కోల నాందేవ్, ఉపాధ్యక్షులు వెట్టి లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి, ఆత్రం మధుకర్, కోశాధికారి తొడసం ఇంద్రు,లతో పూర్తి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు భారత రాజ్యాంగంలో పొందపరచిన ఆదివాసి హక్కులు,చట్టాలను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ మేరకు నూతన మండల అధ్యక్షులు మాట్లాడారు ఆదివాసి హక్కులను పరిరక్షిస్తూ, ఆదివాసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటీకి కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుడే కైలాష్, ముకడే విష్ణు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిడ్మకి రామారావ్, కోశాధికారి జైతు, ఏటీపీ రాష్ట్ర నాయకులు గేడం శ్రీరామ్, గదిగూడ, బేల మండల అధ్యక్షులు,కుమ్రం,శంకర్,నందు కుమార్,నటరాజ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంబిబిఎస్ సీటు సాధించిన వైష్ణవికి సన్మానం

**జన్నారం, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

ఎంబిబిఎస్ లో సీటు సాధించిన జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన గొల్లపల్లి సుభాష్ – వాణి దంపతుల కూతురు వైష్ణవిని సోమవారం పొనకల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ కులం నుంచి వైష్ణవి



ఎంబిబిఎస్లో సీటు సాధించడం గర్వకారణం అని పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, జిల్లా నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, వోల్లాల నర్సాగౌడ్, ఎరుకల రమేష్ గౌడ్, గాజుల లింగన్న గౌడ్, ఏనుగంటి కిరణ్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర గౌడ్, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చింతలమానేపల్లి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని విద్యుత్ వినియోగదారులకు 15.10.2024 మంగళ వారం రోజున కౌటాల సబ్ స్టేషన్ లో బూస్టర్ పి టి ఆర్ కొత్తది ఏర్పాటు చేయబడుతుంది. అందువలన ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. మండలంలోని చింతలమానేపల్లి, రవీంద్ర నగర్, బాబాసాగర్, రంగవెల్లి, డబ్బా, బాలాజీ అంకోడా గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుంది. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఏ డి ఈ విద్యుత్ శాఖ కోరారు.

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

### రక్త దానం అంటే మళ్ళీ ప్రాణం పోయడమే - ఎమ్మెల్యే అనిల్ జాధవ్- ఏ రాత్రిలో ఏ సహాయం కావాలన్న అందుబాటులో ఉంటాను - అందరం కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

**బోథ్, అక్టోబర్ 14,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని కౌఠ బి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో కావేరి బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి దాతలు పండ్లు అందించి ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు,విడిసి సభ్యులు ఎమ్మెల్యే కి సన్మానించారు. ఇటీవల వెలువడిన డిఎస్సి ఫలితాల్లో ఉపద్యాయ ఉద్యోగాలు సాధించిన వారికి యూత్ సభ్యులతో కలిసి గౌరవ ఎమ్మెల్యే సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ అన్ని దానాలలో రక్తదానం గొప్పదని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణ దానం చేసినట్టే అని మన రక్తాన్ని ఇంకొకరికి అందిస్తున్నామంటే వారికి ప్రాణం పోసినట్టే అని స్వామి వివేకానంద యూత్ సభ్యులు చేస్తున్న ఈ అద్భుతమైన పనిని అభినందించారు. గ్రామ అభివృద్ధికి యువతనే మార్గదర్శులు అని యువత ఎల్లప్పుడూ ఇలాంటి పనులు చేస్తూ ఉండాలని ఇతర గ్రామాల యువకులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గంగమ్మ ఒడికి గౌరమ్మ

**తలమడుగు అక్టోబర్ 14 సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ప్రత్యేకంగా భక్తి శ్రద్ధలతో ఆటపాటలతో జరుపుకునే రాష్ట్ర పండుగ బతుకమ్మ తొమ్మిది





రోజులపాటు తిరొక్క పేర్లతో ప్రతిరోజు గౌరమ్మను పూజించి సాంస్కృతిక నృత్యాలు చేస్తూ ఆనందంగా ఆడబిడ్డలు జరుపుకుంటారు. అందులో భాగంగా బతుకమ్మను తిరిగి ఇంటికి సాగనంపడంలో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో గల బతుకమ్మలను దగ్గరలో ఉన్న వాగులో ఆ గంగమ్మ ఒడిలో ఈ గౌరమ్మను వేయడం జరిగింది. చిన్న పెద్ద అందరు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ చివరి రోజు కావడంతో బతుకమ్మను



రంగురంగుల పువ్వులతో బతుకమ్మను కనువిందుపరిచేలా ఒకరి కంటే ఒకరు రకరకాలుగా బతకమ్మను చేసుకుని ఆ బతకమ్మ అమ్మలక్కలంతా ఎత్తుకొని రహదారి వెంట వెళ్తుంటే వందలాది సంఖ్యలో మహిళలంతా ఆ బతుకమ్మలతో చూడ్డానికి రెండు కళ్ళు సరిపోవు ఓ పండగ వాతావరణం సంతరించుకుంది. అనంతరం మండల కేంద్రంలోని తవారి బంగ్లం ఎదుట డీజే పాటలతో మహిళలు కోలలు వేస్తూ నృత్యాలు చేయడం జరిగింది. వచ్చే ఏడాది వరకు ఎలాంటి ఆపదలు రాకుండా చూసుకోవాలని ఆ గౌరమ్మను కోరుకొని ఆ గంగమ్మ గుడికి గౌరమ్మను చేర్చి వారి ముక్కులను మొక్కుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో



మహిళలకు ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది. మండల కేంద్రంతో పాటు బరంపూర్ కుచులపూర్ మరియు సుంకిడి ఆయా గ్రామాలలో కూడా బతుకమ్మలను వైభవంగా తయారుచేసి నిమర్జనం చేయడం జరిగింది.

## ప్రైవేటు హాస్పిటల్స్‌కు దీటుగా సింగరేణి హాస్పిటల్స్


**శ్రీరాంపూర్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ఆర్కే 8 డిస్పెన్సరీలో సోమవారం నూతన కారు షెడ్డును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ప్రైవేటు హాస్పిటల్స్ దీటుగా సింగరేణి హాస్పిటల్స్ చేస్తున్నామని, సింగరేణి



సంస్థ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో, మౌలిక సదుపాయాల కల్పనలో ముందు ఉంటుందని అన్నారు. డిస్పెన్సరీలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను సంస్థ కల్పించడం జరుగుతుందని, అందులో భాగంగా నే నూతన ఆంబులెన్స్ షెడ్డును ప్రారంభించుకోవడం అభినందించదగిన విషయమని తెలియజేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు కావలసిన అన్ని వైద్య సదుపాయాలను శ్రీరాంపూర్ ఏరియాలోని రెండు డిస్పెన్సరీలో అందించడం జరుగుతుందని వీటిని ఉద్యోగుల వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం సత్యనారాయణ , గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా , డివై సీఎంవో పి రమేష్ బాబు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడెం మండలంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కడెం,అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ ఆడపిల్లల ఆత్మగౌరవానికి ప్రతీకైన బతుకమ్మ సంబరాలు సోమవారం రోజున కడెం మండలంలోనీ మాసాయిపేట, లింగాపూర్ , ఎలగడప, ధర్మాజీపేట్, తదితర గ్రామాల్లో ముగిశాయి. తొమ్మిది రోజులపాటు తీరకపోతే



బతుకమ్మలు పేర్చి ఒకే వేదిక వద్ద ఉంచి వాటి చుట్టూ మహిళలు యువతులు ఆడిపడారు. గౌరమ్మకు ఇష్టమైన నైవేద్యాలు రోజుకొకటి సమర్పించి ఆడపడుచులు భక్తిని చాటుకున్నారు. చివరి రోజు సోమవారం సద్దుల బతుకమ్మని పేర్చి గౌరమ్మకూ పూజలు చేశారు . వేడుకలు ముగింపు సందర్భంగా “ బతుకమ్మ పోయి రావమ్మా... వచ్చే ఏడు మళ్లీ రావమ్మా” అంటూ పాటలు పాడారు. అనంతరం బతుకమ్మలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

### కలమడుగు పెట్రోల్ బంకు వద్ద
## ఘర్షణ పడిన ఇరువర్గాల బైండోవర్


**జన్నారం, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం కలమడుగు పెట్రోల్ బంకు వద్ద ఈ నెల 10న ఘర్షణ పడిన ఇరువర్గాలకు సంబంధించిన తొమ్మిది మందిని సోమవారం కేసు నమోదు చేసుకుని స్థానిక ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి వద్ద బైండోవర్ చేసినట్లు స్థానిక ఎస్సై గుండేటి రాజవర్ధన్ తెలిపారు. ఒకరిపై అనవసరంగా దుర్భాషలాడుకుంటూ ఘర్షణకు పాల్పడినందుకు ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెంకల శ్రీనివాస్, గట్టు గణేష్, సంగ అంజిక, సంగ తిరుపతి, ఆకుల బాలాజీ, కుడుకల విజయ్, సత్పడి రోహిత్, గుడ్ల హర్షవర్ధన్, గుమ్ముల అరవింద్ లను ఎమ్మార్వో ఎదుట హాజరు పరిచినట్లు ఎస్సై రాజవర్ధన్ తెలిపారు.

## మనోరంజన్ సముదాయంలో ఖాది మేళ

**శ్రీరాంపూర్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయిలో వావిలాల ఖాదీ గ్రామోఉద్యోగ్ వారి ఖాది మేళను సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి,సేవ అధ్యక్షురాలు శ్రీమతి రాధాకుమారి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ,సింగరేణి ఉద్యోగులకు డిస్కౌంట్లలో ఖాదీ వస్త్రములను శ్రీరాంపూర్ ఏరియాలో అందుబాటులోకి తేవడం చాలా సంతోషకరమైన విషయమని సింగరేణి ఉద్యోగులు క్రెడిట్ పద్ధతిలో కూడా తీసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,డీజీఎం పర్సనల్ పి అరవిందరావు,సీనియర్‌పిఓ పి కాంతారావు,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ భవన స్థలంలో వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి




**బెల్లంపల్లి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం రోజున బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ ను కలిసి కొత్త అంబెద్కర్ భవన స్థలంలో ఇసుక కంకర బిజినెస్ చేస్తున్న వ్యాపారులపైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అక్కడి నుండి ఇసుక కంకరను తీసివేయాలని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, ఉపాధ్యక్షులు కుష్ణపల్లి రాజలింగు, కార్యదర్శి గొడిసెల చంద్రమౌళి, ప్రచార కార్యదర్శులు గోగర్ల శేఖర్, జంజర్ల రవిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలిల కులస్తుల
## తొలి చీర అందుకున్న మహాలక్ష్మి అమ్మవారు

**కుబీర్,అక్టోబర్ 13,సూర్య మేజర్ న్యూస్**
అనాదిగా పూర్వకాలం నుండి వస్తున్న ఆచారం ప్రకారం కుబీర్ గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారు పద్మశాలి కులస్తుల చేత తొలి చీరను అందుకోవడం జరుగుతుంది.అదేవిధంగా విజయదశమి పండుగను పురస్కరించుకొని పద్మశాలి సంఘం నుండి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు భాజభజంత్రీల మధ్యన అంగరంగ వైభవంగా తొలి చీరను, నైవేద్యమును తీసుకువెళ్లడం జరిగినది. ఈ



కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చిలుక గజేందర్, ఉపాధ్యక్షులు సాప పండరి, తుకారం, గంగాధర్, జీవన్, వాసుదేవ్, హన్మాండ్లు, పోతన్న,భోజన్న,సతీష్,వినోద్, గంగాధర్,రమేష్ ,భీమన్న, లక్ష్మణ్, సిద్దూరు పోతన్న, నరేందర్, సాయి ప్రసాద్, కృష్ణమూర్తి, మహేష్ ,కోలూరు లక్ష్మణ్,పోశెట్టి,రామలింగం,గజేందర్,శ్రీనివాస్,కత్తూర్ రమేష్,సిలార్ గంగాధర్ పలువురు కుల సభ్యులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాల

# అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టి కొనసాగుతున్న అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని, 250 మంది జనాభా కన్నా అధికంగా గల వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి అనుసంధానమయ్యే బి.టి. రోడ్లు, మరమ్మత్తు వివరాలతో నిబంధనలకు లోబడి నివేదిక అందించాలని తెలిపారు. పెన్షన్, భూగర్భ జల, వంతెనలు, సెగ్రిగేషన్ షెడ్లతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇతర ప్రజా ప్రయోజనకర పనులను వేగవంతం చేయాలని తెలిపారు. సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు ఈ నెల 15 నుండి 19వ తేదీ వరకు జిల్లాలోని 4 మండలాలలో ఎంపిక చేసిన 10 గ్రామపంచాయతీలలో పర్యటిస్తారని, గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తారని తెలిపారు. ఈ నెల 15వ తేదీన జైపూర్ మండలంలో బెజ్జాల, గంగిపల్లి, 16వ తేదీన హాజీపూర్ మండలం వేంపల్లి, పెద్దపేట, 17వ తేదీన జైపూర్ మండలం టేకుమట్ల, హాజీపూర్ మండలం బుద్ధిపల్లి, 18న దండేపల్లి మండలం కన్నెపల్లి, ధర్మారావుపేట, 19న చెన్నూర్ మండలం లింగంపల్లి, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని,ఆయా గ్రామాలలో కొనసాగుతున్న పనుల వివరాలను వేరువేరుగా నివేదికలు రూపొందించి అందించాలని, మానిటర్స్ సభ్యులు ఆయా తేదీలలో గ్రామాలలోని ప్రజలను కలిసి అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకుంటారని తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం సంబంధించిన సర్వే ప్రక్రియను పరిశీలిస్తారని, ఇప్పటి వరకు 11 మండలాలలో సర్వే ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. మానిటర్స్ సభ్యులు గ్రామాలలో పర్యటించే సమాచారాన్ని ఆయా గ్రామాల ప్రజలకు ముందుగా తెలియజేయాలని, మండల స్థాయి అధికారులు ఖచ్చితంగా అందుబాటులో ఉండాలని, గ్రామాలలో కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను ఫోటోగ్రాఫ్లో కలిపి కేంద్రానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి క్రిషి సంచాయ్ యోజన, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన పథకాల క్రింద గ్రామాలలో వ్యవసాయానికి సాగునీరు, త్రాగునీరు, గ్రామాలను మండల కేంద్రాలకు అనుసంధానం చేసే అంతర్గత రహదారుల ఏర్పాటుపై అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర, రాష్ట్ర సింగరేణిలో కొలువులు సాధించిన బెల్లంపల్లి వాసి అనూప్ యాదవ్

**బెల్లంపల్లి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర, రాష్ట్ర, సింగరేణిలో కొలువులు సాధించిన యువకుడు సింగరేణి ప్రాంతంలో మరో ఆణిముత్యం అనూప్ యాదవ్ ఓ పత్రిక ప్రకటనలో తెలియజేస్తూ మాట్లాడారు. ఉద్యోగాల్లో ప్రతిభను చాటడు. కృషి పట్టుదల ఉంటే ఉద్యోగం సాధించడం సులభంతరం అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనతో కృషి చేస్తే ఉద్యోగం అర్హత సాధించడం సాధ్యంమంటున్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రడగంభాల భాస్తికి చెందిన కుర్ర మల్లేష్ కనక దుర్గ దంపతుల రెండోవ సంతానం కుర్రే అనూప్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర లోని సింగరేణి మేనేజ్మెంట్ ట్రైని ఎస్సీసీఎల్ సింగరేణి కాలరీస్ కంపెనీ,పీన్ కేంద్ర, రాష్ట్ర సింగరేణి ఉద్యోగ నియామక పరీక్షల్లో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన రిటన్ టెస్ట్ ఉద్యోగాల్లో తన ప్రతిభను చాటడు. కేంద్రంలోని సింగరేణి



తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంలోని సింగరేణి సంస్థల్లో ఉద్యోగ నియామక పరీక్షలను రాసి కేంద్ర ప్రభుత్వంలోని సింగరేణితోపాటు , తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థలోను రెండు విధాలుగా ఉద్యోగాల్లో అర్హతను పొందాడు. బెల్లంపల్లి బజార్ ఏరియాలో గల గ్రంథాలయం ఎంతగానో తనకు దోహదపడిందని అన్నారు. ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనతో ముందుకెళ్తే ఏదైనా సాధించవచ్చని అన్నారు.

### ప్రజావాణి దరఖాస్తుల

# పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం శివ్వారం గ్రామానికి చెందిన రాజశ్రీ అంజన్న



నిరుపేద అయిన తనకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ మందిర్లో పూజారిగా పనిచేస్తున్న మనీష్ కుమార్ మిశ్రా తనకు ఇంటి స్థలం ఉందని తనపై ఆధారపడిన కుటుంబ సభ్యుల పోషణ, పిల్లల సంరక్షణ కొరకు నిరుపేద అయిన తనకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ తన దరఖాస్తులో బెల్లంపల్లి పట్టణంలోని స్మశాన వాటిక, బజార్ ఏరియా, పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో రహదారులకు అడ్డంగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేని రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎల్లపు శంకరయ్య తనకు గ్రామ శివారులో పట్టాభూమి ఉందని, పట్టాదారు పాస్ పుస్తకంలో భూమి విస్తీర్ణం తక్కువగా నమోదు కావడంతో పాటు ఇతరుల పేరిట తప్పుగా రికార్డు అయి ఉందని, ఈ పొరపాటును సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, తనకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా సింగరేణి సంస్థ వారు ఆధీనంలోకి తీసుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### డి.ఎస్.సి. నియామక అభ్యర్థుల పోస్టింగ్ కొరకు కౌన్సిలింగ్ - జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య

మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :2024:జిల్లాలో డి.ఎస్.సి. - 2024 లో ఎంపికై నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులు ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులు పాఠశాల పోస్టింగుకు సంబంధించి కౌన్సిలింగ్ ప్రక్రియకు సకాలంలో తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

### డి.ఎస్.సి. నియామక అభ్యర్థుల పోస్టింగ్ కొరకు కౌన్సిలింగ్ - జిల్లా విద్యాశాఖ అధికారి

**ఆసిఫాబాద్,14 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్:** జిల్లాలో డి.ఎస్.సి- 2024లో ఎంపికై నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులు ఈ నెల 15న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులు పాఠశాల పోస్టింగుకు సంబంధించి కౌన్సిలింగ్ ప్రక్రియకు నియామక ఉత్తర్వు, 2ఫోటోలు,ర్యాంక్ కార్డుతో సకాలంలో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు

# బతుకమ్మ ... వెళ్లి రావమ్మా !

### - ముగిసిన బతుకమ్మ సంబరాలు
### - ఆడి పాడిన మహిళలు, యువతులు, చిన్నారులు

**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :**

సద్దుల బతుకమ్మ సంబరాలుసోమవారం రోజున అంబరాన్నంటాయి. ఆడ పిల్లల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు ఎంగిలి పూలతో మొదలై సోమవారం రోజున సద్దులతో ముగిసింది. మహిళలు తొమ్మిది రోజులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. ఖానాపూర్ పట్టణంతో పాటు మండలంలోని పాతఎల్లాపూర్, సత్తెనపల్లి, తర్లపాడ్ , బీర్నంది , రాజుర, తదితర గ్రామాల్లో నీ మహిళలు, యువతులు వివిధ రకాల



పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. " రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీ రామ ఉయ్యాలో... ఒక్కేసి పువ్వేసి చందమామ.. అంటూ తీరొక్క పాటలతో ఊరువాడ మారు మోగింది. ప్రధాన కూడళ్ల వద్దకు చేరుకుని బతుకమ్మల చుట్టూ వలయాకారంలో తిరుగుతూ లయబద్ధంగా చప్పట్లు కొట్టారు. అనంతరం ఆడి పాడారు. బియ్యపు పిండి, వేప పండ్లతో తయారు చేసిన నైవేద్యాన్ని బతుకమ్మకు సమర్పించారు. వచ్చే ఏడు మళ్లీ రావమ్మా అంటూ తల్లికి నీరాజనాలు పట్టారు. అనంతరం సమీపంలోని గోదావరి, చెరువులు, నదుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

### 68వ ధమ్మచక్ర పరివర్తన్ దివస్ మహోత్సవం



**నార్నూర్ అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలకేంద్రంలో సోమవారం రోజు ఘనంగా 68వ ధమ్మచక్ర పరివర్తన్ దివస్ మహోత్సవం కార్యక్రమంను నార్నూర్ అంబేద్కర్ అసోసియేషన్, అంబేద్కర్ యూత్,విశాఖ మహిళా మండళ్ళి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక మాజీ సర్పంచ్ ప్రజా నాయకుడు బానోత్ గజానంద్ నాయక్ పాల్గొని భగవాన్ బుద్ధ, మరియు పరంపూజ్య డాక్టర్ బాబాసాహెబ్ చిత్ర పటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమం నిర్వహిస్తూ అంబేద్కర్ విగ్రహం నుంచి దీక్ష భూమి, జింగుడ అనంతరం అంబేద్కర్ భవన్ వరకు మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు లోఖండే కేశవ్ రావ్. కాంతా రావ్, దేవరావు.కర్మన్ కార్ బ్రిజలాల్, బాలాజీ కాంబ్లె,, విజయ్ ,చంద్ర శేఖర్. చరణ్ దాస్,దుర్గే కేశవ్. రాథోడ్ ఉత్తమ్. సురేష్ ఆడే. యునస్ అక్కని.మనకు పటేల్, ఆనంద్ రావ్, దుర్గే రుక్మిణి బాయి. నిర్మల, మినా.కాంబ్లె అనిత. రాధ బాయి. లోనబాయి,సేవంత,బౌద్ధ ఉపసక్, ఉపసిక గ్రామస్తులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



సూర్య



## ఏటీసీలో కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**మందమర్రి టౌన్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

టాటా టెక్నాలజీ సారధ్యంలో నూతనంగా నిర్మితమైన అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ)లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మందమర్రి పట్టణ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటీసీ కేంద్రంలో ఆరు కోర్సులు నిర్వహిస్తున్నామని, అందులో మూడు కోర్సులు ఒక సంవత్సరం కాలవ్యవధి, మిగిలిన మూడు కోర్సులు రెండు సంవత్సరాల కాలవ్యవధి కలిగి ఉన్నాయని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తిగల అభ్యర్థులు అక్టోబర్ 14 నుండి అక్టోబర్ 19 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఐటిఐ వెబ్సైట్ లో అంతర్జాలంలో దరఖాస్తు చేసుకున్న అనంతరం ఐటిఐ కళాశాలలో సంప్రదించాలని తెలిపారు. జిల్లాలో 25 ఐటిఐ కళాశాలలు ఉండగా, కేవలం పట్టణ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మాత్రమే ఏటీసీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7013846573, 9154549697, 9885981959 గల నంబర్లో చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

## స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జిఎం

**మందమర్రి టౌన్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏరియా జి దేవేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.




ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఎస్సీటిసి అండర్ సింగరేణి సిఎస్ఆర్ మందమర్రి ఏరియా, రీజనల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ (ఆర్డిఎస్డిఇ), హైదరాబాద్ ఆధ్వర్యంలో కంప్యూటర్, డిటిపి కోర్సులను ప్రారంభించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు సింగరేణి యాజమాన్యం స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు లబ్ది చేకూర్చు దిశగా, సామాజిక బాధ్యతగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని జిఎం తెలిపారు. కంప్యూటర్, డిటిపి కోర్సును ప్రారంభించడం సంతోషంగా ఉందని, స్థానిక నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఈ అండ్ ఎం డిజిఎం వై వెంకటరమణ, జిఎంవిటిసి మేనేజర్ శంకర్, జిఎంవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, కంప్యూటర్ శిక్షకులు బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి

**మందమర్రి టౌన్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మందమర్రి పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన మార్త కుమారస్వామి (55) స్టేషన్ రోడ్ లో మద్యం మత్తులో మురుగు కాలువలో పడి మృతి చెంది ఉండవచ్చని పోలీసులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు సంఘటన స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని సర్కిల్ సిఐ శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు తెలిపారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ వారి ఆధ్వర్యంలో రుణ వితరణ కార్యక్రమం.

**నిర్మల్ అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ వారి ఆధ్వర్యంలో రుణ వితరణ.సోమవారం ఉదయం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పలువురు ఎస్సీ, ఎస్టీ, మహిళా లబ్ధిదారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ వారి ఆధ్వర్యంలో ముద్ర, స్టాండప్ ఇండియా పథకాల లో భాగంగా లబ్ధిదారులకు 12 ఆటోలు, మూడు కార్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నరసింహ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, ఎంఎస్ఎంఈ చీఫ్ అశోక్, లబ్ధిదారులు, బ్యాంకు అధికారులు, ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడానికే భోజ్జన్న బువ్వ

**ఉట్నూర్,అక్టోబర్14 సూర్య మేజర్ న్యూస్:**

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే పేదప్రజల ఆకలి తీర్చడానికి భోజ్జన్న బువ్వ కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ నాయకుడు అజ్మీర సురేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ కార్యాలయంలో ప్రతిసోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రజలు అధికంగా వస్తారన్నారు. వారి ఆకలి తీర్చడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు..

### సమస్యలు పరిష్కరించాలని

## రోడ్ ఎక్కిన అన్నదాతలు



**ఉట్నూర్, అక్టోబర్14 సూర్య మేజర్ న్యూస్:**

ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో సోమవారం స్థానిక రైతులు ప్రధాన రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయాలన్నారు. అలాగే రైతు భరోసా డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమకు పూర్తిగా రుణమాఫీ కాక రైతు భరోసా రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. దింతో రోడ్డుపై భారీగా ట్రిఫిక్ జామ్ అయింది.

### గిరిజన నిరుద్యోగ అభ్యర్థుల

## సమస్యలను పరిష్కరించాలి

**ఉట్నూర్, అక్టోబర్14 సూర్య మేజర్ న్యూస్:**

ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్ ను సోమవారం ఉట్నూర్




లోని ఆయన కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన నిరుద్యోగ అభ్యర్థులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజన అభ్యర్థులు ఉపాధి లేక తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్ తనపరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

### రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రారంభించిన ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ధర్మాజీగారి రాజేందర్**



**సోన్, అక్టోబర్14 సూర్య మేజర్ న్యూస్:**

రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ నిర్మల్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్ అన్నారు. సోన్ మండలం లోని న్యూ వెల్మల్ గ్రామంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ వరి రకం ధర రూ.2320/- సాధారణ రకం వరి ధర రూ.2300/- ఉందని తెలిపారు. రైతులు తాలు, తప్ప లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఉమామహేశ్వరి, ప్రగతి, డైరెక్టర్లు తోట సాయన్న, బొల్లి దయాకర్, విడిసి చైర్మన్ రోడ్డ రాజేశ్వర్, కోశాధికారి గజ్జల గంగాధర్, పెద్ద లక్ష్మన్, బ్యాంకు సిబ్బంది, శ్రీనివాస్, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కౌతాల , సూర్య మేజర్ న్యూస్**

కౌటాల సబ్‌స్టేషన్ పరిధి లో బుస్టర్ పిటీఆర్ కొత్తది మంగళవారం ఏర్పాటు చేయబడుతుంది కనుక ఉదయం 10.00 గంటల నుండి సాయత్రం 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది, కౌటాల మండలంలోని కౌటాల, తలోడి, చీపురుదుబ్బ, బోధన్ పల్లి, ముత్యంపేట్,గుండాయిపేట్ , గుడ్లబోరి, వీర్దంది, మొగడ్డగడ్ , గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని. ఏ ఇ. రవీందర్ ఒక ప్రకటన లో తెలిపారు విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## రైతుల ఆందోళన

**కౌతాల , సూర్య మేజర్ న్యూస్**

విద్యుత్ ను సక్రమంగా సరఫరాచేయాలని డిమాండ్ చేస్తు కౌతాల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట, కౌతాల - కాగజ్ నగర్ రహదారి పై రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మండలంలోని గుండాయి పేట్ , గుడ్లబోరి, మొగడ్ దగడ్ , రణవెల్లి, తుమ్మిడి హెట్టి గ్రామాల రైతులు మాట్లాడుతూ కేవలం రెండు, మూడు గంటలే విద్యుత్ సరఫరా చేస్తుండడంతో పంటలకు సాగునీరు అందించలేక పోతున్నామని వాపోయారు. విద్యుత్ లోవోల్టేజ్ కారణంగా విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని తెలిపారు. విద్యుత్ అధికారులకు విన్నవించిన పాటించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**భైంసా రూరల్,అక్టోబర్ 14,సూర్య మేజర్ న్యూస్**



వరంగల్ జిల్లా దేశాయిపేటలోని మహాత్మ జ్యోతిబా పులే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండుగలను వెంటనే అరెస్టుచేయాలనీ తెలంగాణా బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి డిమాండు చేశారు.లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం దారుణమని తెలిపారు.